# అర్ధవీడులో శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## “పొలం పిలుస్తుంది” కార్యక్రమంలో రైతుల డిమాండ్

**అర్ధవీడు, ఫిబ్రవరి 18 (జనసముద్రం న్యూస్)**

మండలంలోని నాగులవరం, కాకర్ల గ్రామాల్లో సోమవారం “పొలం పిలుస్తుంది” కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై శనగ పంట దిగుబడి వివరాలను తెలుసుకున్నారు.

శనగకు సరైన ధర లభించాలంటే మండల కేంద్రంలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. రైతుల అభ్యర్థనపై జిల్లా అధికారులతో సంప్రదించి త్వరలోనే అర్ధవీడులో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





కార్యక్రమంలో నాగులవరం, కాకర్ల గ్రామాల వీఏలు బాల వెంకటేశ్వర్లు కుమార్, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కొనతం రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ‘మిషన్ వాత్సల్య’ శిక్షణా కార్యక్రమం

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 18 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం మండల మరియు గ్రామ స్థాయిలో బాలల సంరక్షణ మరియు హక్కుల పరిరక్షణపై ‘మిషన్ వాత్సల్య’ పథకం కింద శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా సిపిడివో డి. సంధ్య రాణి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, బాలల హక్కుల పరిరక్షణ, బాలల చట్టాలు, బాల కార్మిక, బాల్యవివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు నిర్మూలన పై బాలల పర్యవేక్షణ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి, ఎస్సై డి. రామ్ కుమార్, డాక్టర్ ఎవీకే. చైతన్య, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి-: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 18, 2026:**

మంచిర్యాల జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో చేపట్టిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ





పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అమృత్ 2.0 పథకం కింద పట్టణంలో చేపట్టి కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారక స్పోర్ట్స్ స్టార్ షటిల్ టోర్నమెంట్ పోస్టర్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మద్దిపాటి.



పోస్టర్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 18 ద్వారకా తిరుమల.**

ద్వారకాతిరుమలలో ద్వారకా స్పోర్ట్స్ స్టార్స్ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న షటిల్ టోర్నమెంట్ పోస్టర్ని అమరావతి సచివాలయంలో బుధవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్ రేపు శుక్రవారం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల మండలం యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ , ద్వారకా తిరుమల మండలం వాణిజ్యసెల్ అధ్యక్షుడు మహంకాళి గంగాధర్ , ద్వారకా స్పోర్ట్స్ స్టార్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి నిత్యాన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఫిబ్రవరి 17 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల క్షేత్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్య వైశ్య కళ్యాణ మండప ట్రస్ట్ వారి నిత్యాన్నదాన ట్రస్ట్ కి బుధవారం అశ్వరావుపేట వాస్తవ్యులు గుడివాడ కృష్ణమూర్తి, లక్ష్మి సరోజ దంపతులు రూ. 1,01,116/- కళ్యాణ మండపంలో జమ చేశారు. దాతలకి ట్రస్ట్ చైర్మన్ బొండాడ రామ్మోహన్రావు దంపతులను శాలువతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని, విరాళం బ్రాండును అందజేశారు.



# కోర్టు బజార్, జెండా చెట్టు బజార్ లో ఏర్పాటు చేసిన అర్బన్ హెల్త్ సెంటర్స్ ను తన సిబ్బందితో విజిట్ చేసిన భూపతిరావు


**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 18;**

ఏఎమ్ఓ ఆఫీసు (అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్) యం.భూపతి రావు పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని కోర్టు బజార్, జెండా చెట్టు బజార్లో అర్బన్ హెల్త్ సెంటర్స్ ను తన సిబ్బంది తో విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ల్యాబ్ టెక్నీషియన్ జ్వరాలు ఎక్కువగా వస్తే వెంటనే ఏఎమ్ఓ ఆఫీసు కు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికి జ్వరం వస్తే మలేరియా రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు, రికార్డు లను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ద్రాక్షాయని, సబ్ యూనిట్ ఆఫీసర్ డి.లక్ష్మయ్య, సూపర్వైజర్ టి.



నాగేశ్వరావు, హెల్త్ అసిస్టెంట్ లు డి. మురళీధర్, బి. వాగ్యనాయక్, కె. నాగు నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ లు రఫీ,హనుమంతరావు, వంశీకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.





# అంబటి రాంబాబుకు సంఘీభావం తెలిపిన అనపర్తి మాజీ శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణ రెడ్డి





**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:18 తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి:**

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి బెయిల్ పై విడుదలైన కాపు నేత, మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబటి రాంబాబు ను రాజానగరం మాజీ శాసనసభ్యుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా స్వగృహంలో అనపర్తి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై అంబటి రాంబాబుకు సంఘీభావం తెలిపారు. అన్ని వర్గాల నాయకులు ఐక్యంగా నిలిచి తమ మద్దతును ప్రకటించారు.

అక్రమ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుచుకుంటున్న అంబటి రాంబాబు ప్రజాసేవలో మరింత చురుకుగా కొనసాగుతారనిమాజీశాసనసభ్యులు సూర్యనారయణరెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ శేఖర్ రెడ్డి 40వ వర్ధంతి



-శేఖర్ రెడ్డి జీవితం స్ఫూర్తి దాయకం.
-చివరి శ్వాస వరకు పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన కమ్యూనిస్టు కామ్రేడ్ శేఖర్ రెడ్డి.
-ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు.

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18: డిండి :-**

ప్రజా పోరాటపు వేగుచుక్కగా కార్మిక కర్షక పోరాటాల వెలుగు రేఖగా తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం,ప్రజల కోసం పాటుపడిన విరామమెరగని కమ్యూనిస్టు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి అన్నారు.

బుధవారం అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్ రెడ్డి 40వ, వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఖానాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఎర్రజెండాలు చేతబట్టి డప్పు చప్పులతో కామ్రేడ్ శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్దకు ర్యాలీగా చేరి స్తూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శేఖర్ రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన కుమారుడు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం,కార్మిక కర్షకుల కోసం దేవరకొండ నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో మొదటి వరుసలో ఉండి ఉద్యమంలో అగ్రభాగాన నిలిచేవారని,కామ్రేడ్ శేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి తన చివరి శ్వాస వరకు పనిచేస్తూ ప్రజల కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తల కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.

దేవరకొండ తాలూకా యువజన కార్యదర్శిగా పనిచేసి నియోజకవర్గంలో యువజన సంఘాన్ని బలోపేతం చేశారని, ఖానాపూర్ సర్పంచిగా గ్రామ అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంక్షేమానికి పాటు పడ్డారని, మండలాలు ఏర్పాటు అయ్యాక మొదటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిండి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారని,డిండి ఆయకట్టు దారుల ప్రధాన కార్యదర్శిగా,రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా భారత కమ్యూనిస్టు పార్టీ, ప్రజాసంఘాల బలోపేతం కోసం విరామ మెరుగని కమ్యూనిస్టుగా ఆయన రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని ఆయన జీవితం నేటి తరానికి,యువతకు,పార్టీనాయకత్వానికిఆదర్శప్రాయమని అన్నారు.

ఆయన చనిపోయి 40 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీప్రజల్లోఆయనచేసినపోరాటాలు,కార్యక్రమాలు ప్రజలు మాట్లాడుకోవడం, చర్చించుకోవడం గర్వించదగ్గ విషయమని విజేందర్ రెడ్డి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్డెమాను లచ్చయ్య,శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన జంగయ్య,కొత్తగొల్ల పేద జంగయ్య, తాటికొండ శ్రీను, వేముల శ్రీను,మాడ్గుల శ్రీను, దామోదరచారి,వెంకటయ్య,పార్టీసభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యర్రబాలెం లో జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఫిబ్రవరి 18;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఐటిడిఎ) లో బుధవారం మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు, వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య సూచన మేరకు సత్తెనపల్లి గజ్జల హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గజ్జల శారదా రెడ్డి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో యర్రబాలెం మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. చూపు సరిగా కానరాని, కంటి మసకలు ఉన్నవారికి కళ్ళద్దాలు తక్కువ రేటుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# డిగ్రీ మొదటి సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటిన కరీంనగర్ ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల విద్యార్థిని

**జగిత్యాల జిల్లా (రాయికల్) జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 18**

శాతవాహన విశ్వవిద్యాలయం కరీంనగర్ విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని షేక్ సమ్రీన్ 9.04 ఎస్ జి పి ఎ సాధించి జగిత్యాల జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి స్థానంలో నిలిచింది

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏ అశోక్ మరియు కళాశాల కామర్స్ విభాగాధిపతి అంకం గోవర్ధన్, రజిత మరియు అధ్యాపకులు విద్యార్థినినీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రమశిక్షణతో, అంకితభావంతో విద్యార్థులు చదివి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందించబడుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలో కామర్సు భాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు దోహదపడిన అధ్యాపకులను అభినందించారు

ఈ కార్యక్రమంలో కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజభద్రత కోసం అవగాహన కార్యక్రమం

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ పీబ్రవరితేది 18**

కొయ్యూరు మండలం అల్లూరి జిల్లాలో, ఎస్. ఐ. కొయ్యూరు సిబ్బందితో కలిసి చింతలపూడి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించాము.

గ్రామస్తులకు క్రింది అంశాలపై అవగాహన కల్పించబడింది:

రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం మరియు డ్రైవింగ్ లైసెన్స్ యొక్క ప్రాముఖ్యత

సైబర్ నేరాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

మహిళలపై నేరాలు చట్టపరమైన రక్షణలు

గంజాయి అక్రమ రవాణా మరియు దాని దుష్పరిణామాలు నాటు సారా తయారీ, రవాణా మరియు వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు గ్రామ ప్రజలు చట్ట విరుద్ధ కార్యకలాపాలపై పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరడమైనది. సమాజ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని సూచించడమైనది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు...

- వివేకానంద కాలనీలో మురుగు నీరు
- ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఎందుకు?
- పార్కు పరిసరాల్లో అస్వచ్ఛ వాతావరణం.






**శంకర్ పల్లి,(జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి18)**

శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో వివేకానంద కాలనీ డ్రైనేజీల సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఒకవైపు పాఠశాల, మరోవైపు కళాశాల, ఇంకోవైపు ప్రజలు ఆటలు, విశ్రాంతి కోసం చేరే పార్కు మధ్యలోనే మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది. దీని వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది.

**విద్యాసంస్థల మధ్యే మురుగు సమస్య...**

డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్న ప్రదేశం ప్రధాన దారి కావడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తున్నారు. చిన్నారులు పాఠశాలకు వెళ్లేటప్పుడు మురికి నీటిని దాటుకుంటూ వెళ్లాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. కళాశాల విద్యార్థులు కూడా ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు స్కూల్, మరోవైపు కళాశాల ఉన్న ప్రదేశంలో ఇలా మురికి నీరు ప్రవహించడం చాలా ప్రమాదకరం. పిల్లలకు ఏమైనా అంటువ్యాధులు వస్తే బాధ్యత ఎవరిది? అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**పార్క్ పరిసరాల్లో అస్వచ్ఛ వాతావరణం...**

ఇదే ప్రాంతంలో సాయంత్రం వేళ చిన్నారులు, మహిళలు, వృద్ధులు, ఆటలు, విశ్రాంతి కోసం పార్క్‌కు వస్తుంటారు. అయితే పార్క్ చుట్టూ దుర్వాసన వ్యాప్తి చెందడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ప్రశాంత వాతావరణం కోసం వచ్చే ప్రజలకు ఈ పరిస్థితి తీవ్ర నిరాశ కలిగిస్తోంది. పార్క్‌లో ఆడుకునే పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ప్రధానదారి దుర్భర స్థితి..**

మురికి నీరు రోడ్డుపై నిల్వ ఉండటం వల్ల రోడ్డు దెబ్బతింటోంది. వాహనదారులు జారిపడే ప్రమాదం ఏర్పడింది. పాదచారులు మురుగు నీటిని తప్పించుకుంటూ నడవాల్సిన పరిస్థితి. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇదే మా ప్రధాన దారి. ప్రతిరోజూ మురుగు నీటిలోనే వెళ్లాలి. అధికారులు చూస్తూ చూడనట్టు వ్యవహరించడం బాధాకరం అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ఆరోగ్యం విలువైనది కాదా? వ్యాధులు వస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**ఆరోగ్య హానికర పరిస్థితి**

మురుగు నీరు ఎక్కువకాలం నిల్వ ఉండటం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు పెరిగే అవకాశముంది. ముఖ్యంగా చిన్నపిల్లలు మురుగు నీటికి దగ్గరగా ఆడుకోవడం వల్ల చర్మవ్యాధులు, జ్వరాలు రావచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే దోమల పెరుగుదల కారణంగా కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. అధికారుల వెంటనే స్పందన అవసరం. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి. డ్రైనేజీ లైన్లను పూర్తిస్థాయిలో పరిశీలించి మరమ్మతులు చేయాలి.

**నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలి...**

మురుగు నీరు నిల్వ కాకుండా సరైన పారుదల వ్యవస్థ ఏర్పాటు చేయాలి. పార్క్ పరిసరాల్లో శానిటేషన్ చర్యలు బలోపేతం చేయాలి. అని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**మాకు ఆరోగ్యకర వాతావరణం కావాలి.**

ఒకవైపు విద్యాసంస్థలు, మరోవైపు ప్రజలు విశ్రాంతి కోసం వచ్చే పార్కు మధ్యలో ఈ విధంగా డ్రైనేజీలు పొంగిపొర్లడం స్థానిక పాలన వైఫల్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది ఏదీ లేదని, వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు. ప్రస్తుత పరిస్థితి మరింత విషమించకముందే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటారా? లేక ప్రజలు ఇంకా ఇబ్బందులు పడాల్సి వస్తుందా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజల ఆరోగ్యం రక్షించడం అధికారుల బాధ్యత అనే విషయం మరువకూడదు.

# కత్తులతో బెదిరించి మూడు తులాల బంగారం లూటీ

- శంకర్‌పల్లి శివారులో దొంగల దాడి
- వాహనదారులు భయాందోళన
- నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చర్యలు ఎక్కడ?






**శంకర్ పల్లి (జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి18)**

శంకర్ పల్లి పట్టణ శివారులో మంగళవారం సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో ఓపెన్ లేఔట్ ప్రాంతంలో ఒంటరిగా ఉన్న జంట పై నలుగురు దుండగులు కత్తులతో దాడి చేసి మహిళ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును దోచుకెళ్లిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇస్నాపూర్ నుంచి వికారాబాద్ వెళ్తున్న శ్రీకాంత్ గౌడ్ మరియు అతని స్నేహితురాలు ఓడిఎఫ్ రోడ్ సమీపంలో మూత్ర విసర్జన కోసం ఆగి ఉండగా, నెంబర్ ప్లేట్లు లేని రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన నలుగురు యువకులు ముఖాలకు మాస్కులు కట్టుకుని జంటను కత్తులు చూపించి బెదిరించారు. అనంతరం మహిళ మెడలో ఉన్న బంగారు చైన్ లాక్కొని పరారయ్యారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. డి.ఐ సమరం రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి విచారణ వేగవంతం చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును చేవెళ్ల ఏసీపీ కిషన్ పర్యవేక్షిస్తున్నారని సమాచారం.

నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై చర్యలు ఎందుకు లేవన్న ప్రశ్న?

ఇటీవలి కాలంలో చైన్ స్నాచింగ్, దోపిడీ కేసుల్లో నెంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాల వినియోగం అధికమవుతున్నప్పటికీ, వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టణం శివారు ప్రాంతాల్లో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలు సులభంగా కనిపిస్తున్నా, కఠిన తనిఖీలు జరుగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ పరిస్థితిని అదుపులోకి తేవాలంటే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవాలని, బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**భద్రత చర్యలు పెంచాలి...**

శంకర్ పల్లి పట్టణ శివారు ప్రాంతాలు, ఓపెన్ లేఔట్లు, నిర్మానుష్య ప్రదేశాలలో పోలీస్ పహారా పెంచడంతో పాటు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి గస్తీ బలోపేతం, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా అవసరమని పేర్కొంటున్నారు. ఈ ఘటనతో శంకర్ పల్లి ప్రాంత ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దుండగులను త్వరగా అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


# స్పెషల్ గ్రేడ్ కావటం వల్ల టాక్సులు పెరగవు: చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జనసముద్రంన్యూస్,ఫిబ్రవరి 18,**
**జగ్గయ్యపేట నియోజకవర్గం ఇంచార్జి,**

జగ్గయ్యపేట పురపాలక సంఘం స్పెషల్ గ్రేడ్ కావటం వల్ల పన్నులు పెరగవని, మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చెప్పారు.

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సిబ్బంది , ఉద్యోగుల సంఖ్య 1991 జనాభా లెక్కల ప్రకారం ఉందని, ప్రస్తుత జనాభా 80 వేలకు చేరినందున పట్టణ పరిధి విస్తరించి నందున సేవలు ఆ స్థాయిలో పెరగాల్సి ఉందని, అందుకు స్పెషల్ గ్రేడ్ ఒక్కటే పరిష్కారమని చెప్పారు. చిల్లకల్లు రోడ్డులో ఉర చెరువుని అనుకొని గతంలో టూరిజం శాఖకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమణలకు గురి కాకుండా బందోబస్తు చేయటం జరిగిందని, దానిలో ఎలాంటి అపోహలకు తావు లేదని స్పష్టం చేశారు.





వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్న వాటి నిర్వహణలో విఫలమవుతున్నామని 31, 10 వార్డుల్లో చేస్తున్న పార్క్ అభివృద్ధి పనుల్లో నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కౌన్సిలర్ వట్టెం మనోహర్ మాట్లాడుతూ అత్యవసర సమావేశంలో పేర్కొన్న అంశాలలో టెండర్లు ఆమోదం చేయటానికి అభ్యంతరం తెలిపారు. లెస్ టెండర్లు వల్ల నాణ్యత ఉండటం లేదని, అధికారుల పర్యవేక్షణ దారుణంగా ఉందని, గతంలో జరిగిన పనులపై విచారణ చేయాలని కమిషనర్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

కుక్కల బెడద తీవ్రంగా ఉందని ధనం బోలో కోతుల సమస్య తీవ్రంగా ఉందని కౌన్సిలర్లు గీతా రాణి. తదితరులు కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. కోదాడ రోడ్డులో మున్సిపల్ స్థలాన్ని రక్షించాలని కౌన్సిలర్ పందుల రోశయ్య కోరారు. వేపల వాగులో ఆక్రమణలపై కౌన్సిలర్ మనోహర్ చేసిన విమర్శలకు టిడిపి కౌన్సిలర్ నకరికంటి వెంకట్ సమాధానం ఇస్తూ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రశ్నించారు. ప్రచారం కోసం ఇలాంటి మాటలు మాట్లాడవద్దని వార్డుల్లో సమస్యలపై కౌన్సిలర్లు ప్రస్తావించారు.

# ఛలో సెక్రటేరియట్ మధిర డిపో పోస్టర్ ఆవిష్కరణ

**మధిర ఫిబ్రవరి 18 జనసముద్రంన్యూస్,**

ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో 24.2.2026న జరగబోయే చలో సెక్రటేరియట్ కార్యక్రమంలో ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు,ఆర్టీసీ ఉద్యోగస్తులు ప్రభుత్వంలో విలీనం, 2021వేతన సవరణ,పనిచేస్తున్న ఉద్యోగస్తులందరిని రెగ్యులర్ చేయడం,కార్మికులందరికీ ఉద్యోగ భద్రత,యూనియన్ ల పునరుద్ధరణ లపై మీన మేషాలు లెక్కిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల కాలం గడిచినా కూడా ఆనేక పర్యాయాలు యూనియన్ లు వినతి పత్రాలు సమర్పించినా ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఫిబ్రవరి 24 న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి ఆర్టీసీ జేఏసీ సిద్ధమైంది. మరియు ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా పనిభారం పెంచి =జ బస్సుల సంఖ్య తగ్గించి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టడం దుర్మార్గమని, ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇంకా జాప్యం చెయ్యడం చాలా సిగ్గుచేటని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జే ఏ సీ నాయకులు పేర్కొన్నారు.

ఫిబ్రవరి 24 న జరగబోయే ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ మధిర డిపో నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ వేణుబాబు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన టీడీపీ నాయకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఫిబ్రవరి 18;**

పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ ఆఫీసులో కమీషనర్ గా పనిచేస్తున్న ధూళిపాళ్ల వేణుబాబు కు పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణ 8వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు మాచర్ల నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ కమిషనర్ వేణుబాబు ప్రజాసేవలో మరింతగా రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.





# రైతులకు మేలు జరిగేలా చూస్తా: మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ , జనసముద్రం ప్రతినిధి సురేష్ ఫిబ్రవరి 18**

విజయవాడ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని కలిసి, రైతులకు అండగా ఉండేలా లింకు రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు అంశాలను శాసనసభ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో డొంక రోడ్లు అభివృద్ధి చేసేలా, సహాయం చేయాలని రాష్ట్ర మార్కెట్ కమిటీ సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేసిన అధ్యక్షులు గుంటుపల్లి హరిబాబు , ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్, గూడవల్లి నరసింహారావు, తోట కనకదుర్గ, ధోనేపూడి శివరామయ్య, గుజ్జర్లపూడి బాబురావు . ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు మేలు జరిగేలా వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించారని, లింకు రోడ్ల నిర్మాణం విషయంలో రైతులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకునేలా ప్రస్తుత పరిస్థితి తెలియపరుస్తానని తెలిపారు.

# ఘనంగా ముత్యాలమ్మ పోచమ్మ దేవత మూర్తులకు బోనాలు





**( జనసముద్రంన్యూస్, ) ఫిబ్రవరి 18 టెక్మాల్**

:-.మెదక్ జిల్లా అందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం పరదిలోని గొల్లగూడెం గ్రామంలో ముత్యాలమ్మ, పోచమ్మ దేవాలయంలో 4వ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగ బుధవారం బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న మహిళామూర్తులు గ్రామ దేవతలకు మట్టికుండలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి నైవేద్యం తీసుకొని శివసతుల విన్యాసాలు డప్పు చప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

శ్రీ ముత్యాల పోచమ్మ మత్తడి పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్, గ్రామ పాలకవర్గం సభ్యులు, మండల వివిధ పార్టీల నాయకులు రమేష్ వీరప్ప గ్రామ పెద్దలు ఎత్తున భక్తులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధితో ప్రజల మన్ననలు పొందాలి.

## - సన్మాన కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతా రాములు.



కార్పొరేటర్ చింతలపూడి శ్రావణిని సన్మానిస్తున్న నాగా సీతారాములు



కార్పొరేటర్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 21డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన చింతలపూడి శ్రావణి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతా రాములు ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ మేరకు సుజాతనగర్ లోని నాగా సీతారాములు స్వగృహంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి దంపతులను నాగా సీతారాములు శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల మన్ననలు పొందాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భర్త చింతలపూడి సాయి, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు వీర్ల రమేష్ నాయకులు కంచర్ల కామేశ్వరరావు, చింతాల శ్రీను, గండమాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల భద్రత చట్టాన్ని తక్షణం అమలు చేయాలి.

**చీఫ్ జస్టిస్‌కి వినతి పత్రం అందించిన తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమాఖ్య ప్రతినిధులు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,**
**జనసముద్రంన్యూస్,, ఫిబ్రవరి 18 :**

రాయబాదులో భద్రత చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ల సమైక్య బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కలసి న్యాయవాదుల సంక్షేమం, భద్రతకు సంబంధించిన వినతి పత్రం సమర్పించారు.

న్యాయవాదులపై పెరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టాన్ని తక్షణం అమలు చేయాలని కోరారు.

హెల్త్ కార్డులు, బీమా పెంపు, సంక్షేమ నిధి, నోటరీ నియామకాలు వంటి అంశాలను ప్రస్తావించారు.

ఈ వినతి పత్రాన్ని ప్రజాహిత వ్యాజ్యంగా స్వీకరించి ప్రభుత్వానికి సిఫారసులు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎన్ అమరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు .

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram